# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 2-06-2025 పేజీలు : 6


హనుమకొండ, జూన్ 1: ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇక నుంచి వేగవంతం, సులుభతరం కానుంది. అర్బన్ ఏరియాలోని ఇంటి స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్స్ వంటి ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ సోమవారంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతున్నది. కొద్ది రోజుల నుంచి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ట్రయల్‌రన్‌గా నడిచిన ఈ విధానం విజయవంతం కావటంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు అమలులోకి తీసుకురానున్నారు. రిజిస్ట్రేషన్.తెలంగాణ.జీఓటి.ఇన్ సైట్‌లోకి వెళ్లి ఆస్థుల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్‌ను క్లిక్ చేస్తే షెడ్యూల్ కనపడుతుంది. ఈ షెడ్యూల్‌లో ఆస్థుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సర్వే నెంబర్, విస్తీర్ణం, యజమాని ఆధార్‌నెంబర్, స్టాంపుడ్యూటీ తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. పూర్తి సమాచారం ఉంటేనే స్లాట్ బుక్ అవుతుంది. ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం దాదాపు 80 శాతం ఆన్‌లైన్‌లోనే పూర్తి అవుతుంది. నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌లు కాకుండా చెక్‌పాయింట్ ఉంటుంది. నిషేధిత సర్వే నెంబర్ రాగానే బుకింగ్ నిలిచిపోతుంది. ఇలా చాలా పకడ్బందీగా ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కాగానే ఒక సమయం చూపిస్తుంది.




# రిజిస్ట్రేషన్‌కు నేటి నుంచి స్లాట్ బుకింగ్

# ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**ఇళ్ళలో పైసలు వసూలు చేశారని చెప్తే పాతిక వేల బహుమానం**

**660 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు**



హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 01, ప్రజాజ్యోతి

పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని, ఇంటి కలల సాకారం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయ్యిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశ్చిమ నియోజవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో నేడు నగర మేయర్ గుండు సుధారాణి, నగర కమీషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలసి 660 మంది లబ్ధిదారులకు హంటర్ రోడ్డులోని అభిరామ్ గార్డెన్స్ లో ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఇందిరమ్మ లేని ఇల్లు లేదు. పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇప్పట్లో ఎన్నికలు లేవు కానీ మీ సంక్షేమంపై దృష్టి సారించాం.గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నామని పేర్కొన్నారు. అర్హులకు మాత్రమే ఇళు



ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం,ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించింది.

**ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి డబ్బులు ఇచ్చిన సహించేది లేదు..**

మా పార్టీ వారైన, అధికారైన డబ్బులు తీసుకున్నట్టు తెలియజేస్తే పాతిక వేలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అర్హత ఉండి పేరు రాని వారికోసం ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తా. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు

**- భూ భారతి లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం**

**- ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నా తహసీల్దార్**

**కోడకండ్ల రూరల్,జూన్ 01(ప్రజా జ్యోతి):** కోడకండ్ల మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కే.చంద్రమోహన్ తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


In the reference 1st read above, the Government of Telangana ha[s] [an]nounced the commencement of the Telangana BhuBharati (Record of Right[s in L]and) Act, 2025 on 14-04-2025.

In the reference 2nd read above, the District Collector, Jangaon ha[s issue]d instructions for implementation of the Act by conducting Revenu[e Sad]assulu from 03-06-2025 to 20-06-2025 in Kodakandla Mandal.

In this regard, the following teams have been constituted for conducting the [Reve]nue Sadassulu in an effective manner.

| Team Members | Supervising Officer | Village | Date | Venue |
| --- | --- | --- | --- | --- |
| 1. A.Padmaja, Naib Tahsildar, 2. K. [illegible], Sr. Asst. 3. A.Srinivas, ARI 4. B.Venkatesh, Jr.Asst. 5.G.Ramesh, Jr.Asst 6.B.Nagamani, Jr.Asst 7.K.Pradheep, Jr.Asst 8.Damodar, Jr.Asst 9.Aruna,R.A 10.Raghu, R.A 11. VRAs concerned | K.Chandra mohan, Tahsildar | Regula | 03.06.2025 | MPPS, Regula |
| | | Rangapuram | 04.06.2025 | MPPS, Rangapuram |
| | | Narsingapuram | 05.06.2025 | UPS,Narsingapuram |
| | | Edunuthala | 06.06.2025 | Raithu Vedika, Edunuthala |
| | | Pakhala | 09.06.2025 | MPPS,Pakhala |
| | | Ramavaram | 10.06.2025 | Raithu Vedika, Ramavaram |
| | | Mondrai | 11.06.2025 | MPPS,Mondrai |
| | | Laxmakkapally | 12.06.2025 | Grama Panchayat, Laxmakkapally |
| | | Kodakandla | 13.06.2025 | Raithu Vedika, Kodakandla |
| 1.Anil,Jr.Asst 2.[illegible], R.A 3.Ravi, Bhubharathi Opetar 4.Upendar,VRA 5.Sai,VRA | | (Applications Online Entry Team) | | |

**షెడ్యూల్ వివరాలు:**

జూన్ 3- రేగుల-జూన్ 4- రంగాపూరం

జూన్ 5- నర్సింగాపురం-జూన్ 6- ఏడునూతుల

జూన్ 9- పాఖాల-జూన్ 10- రామవరం

జూన్ 11- మొండ్రాయి-జూన్ 12- లక్ష్మకపల్లి

జూన్ 13- కోడకండ్ల

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

**- ఈ నెల 3 నుంచి గ్రామాల్లో అవగాహన సదస్సులు**

**- రైతులు సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల చేసుకోవాలి**

**- తొర్రూర్ ఆర్డీవో గణేష్ బాబు**



**మరిపెడ,జూన్01(ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని,దీని ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ బాబు అన్నారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజన్ స్థాయి రెవెన్యూ సిబ్బంది అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి అవగాహన సదస్సుల గురించి వివరించారు. ఈ నెల 3వ తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందని,రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులు సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులు సదరు సమస్యను స్థాయిని బట్టి పరిశీలించి విచారణ జరిపి పరిష్కరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతుల్లో నిర్వహించే ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 3వ తేదీన పురుషోత్తమయగూడెం, బురహాన్ పురం,4వ తేదీన గుండెపుడి, ఉమ్మడి గాలివారిగూడెం జీపీ,5న ఉమ్మడి నీలికుర్తి,ఉమ్మడి ఆనెపురం జీపీలు,6న రాంపురం,ఉమ్మడి ఉల్లేపల్లి జీపీలు,9న ఉమ్మడి తాళ్లఊకల్, బీచ్ రాజ్ పల్లి,ఎల్లారిగూడెం జీపీలు,10 ఉమ్మడి తానంచర్ల,ఉమ్మడి తండ ధర్మారం,బాలిని ధర్మారం,లచ్చ తండా జీపీలు,11న ఉమ్మడి వీరారం,ఎడ్జెర్ల, గుర్రప్ప తండా,12న ఉమ్మడి ఎల్లంపేట, గిరిపురం,యలమంచిలి తండా,13న చిల్లంచర్ల,బుర్కితండా, అబ్బాయిపాలెం,దరావత్ తండా, 16తేదీన మరిపెడ మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ తహసీల్దార్ కృష్ణ వేణి,చిన్నగూడురు తహసీల్దార్ మహబూబ్ అలీ, నర్సింహులపేట తహసీల్దార్ రమేష్ బాబు,ఆర్ఐ శరత్ కుమార్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**తొర్రూరు, జూన్ 1 ( ప్రజాజ్యోతి ):** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా కత్తి రవీందర్ , కార్యదర్శిగా నాగిరెడ్డి ,కోశాధికారిగా రాములు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వి%శీ%జమూరి సుధాకర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెరుమండ్ల రవి ,ఉపాధ్యక్షులుగా కిన్నర యాకయ్య, బోలగాని మహేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా నూతనకంటి మంగమ్మ, గౌరవ సలహాదారులుగా సోమేశ్వరరావు, యాకూబ్ రెడ్డి, సోమయ్య, బాలాజీ, మహేశ్ ,కృపాకర్ రాజు,వెంకన్న, బుచ్చయ్య, సోమరాములు, వెంకన్న, సోమ నరసయ్య, యాదగిరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీషర్ట్ ల దాత బొమ్మనబోయిన రాజేందర్ ఈ కార్యవర్గంలోని సభ్యులందరికీ 80 వాకింగ్ టీ షర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం రాజేందర్ ను ఘనంగా సన్మానించారు .ఈ



సమావేశానికి అధ్యక్షత వహించిన నూతన అధ్యక్షుడు కత్తి రవీందర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన అంశమని ప్రతి ఒక్కరూ ఉదయం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని తద్వారా భవిష్యత్తు జీవితమంతా ఆనందంగా కొనసాగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది సభ్యులు యాకూబ్ అలీ, లక్ష్మణ్, బుచ్చిబాబు, వేణు, కిరణ్, మహేశ్, శ్రీకాంత్, రమేష్,నిమ్మల వెంకన్న, శ్రీదర్, సంపత్,యాకయ్య , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామసభలు.**

**తహాసిల్దారు శ్రీనివాస్.**

**రాయపర్తి జూన్ 1 ప్రజా జ్యోతి:** 03/06/2025 నుండి 17/5/25 వరకు మండలంలోని 22 రెవెన్యూ గ్రామాలలో షెడ్యూల్లోతెలిపిన విధంగా భూభారతి గ్రామా సభలు ప్రతి యొక్క రెవిన్యూ గ్రామాలలో నిర్వహించబడును. అని ఇట్టి గ్రామసభలలో భూ సమస్యల పై దరకాస్తు చేసుకోగలరు స్థానిక తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ అని ఒక ప్రకటనలో కోరనైనది. ఈ గ్రామసభలు 3వ తేదీన గన్నారం, తిరుమలయ్య పెల్లి, 04 తేదీన కొండూరు, బురహాన్ పల్లి,5 వ తేదీన కేశవాపురం, కొలను పెల్లి, 6వ తేదీన గట్టికల్లు, ఉకల్లు9 వ తేదీన మొరిపిరాల, మైలారం10 వ తేదీన పెరికవేడు ,కొత్తూరు,11వ తేదీన పోతిరెడ్డిపల్లి, సన్నూరు, 12 వ తేదీన కాట్ర పెల్లి, సన్నూర్, 13 వ తేదీన జగన్నాధపల్లి, కొండాపురం,16వ తేదీన రాయపర్తి,17 రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించబడునని ఈ గ్రామ సభలకు గాను రెవెన్యూ సిబ్బందిని రెండు టీములుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# రాజ్యాంగా పరిరక్షణ వేదిక(ముస్లింల)
# మరిపెడ కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షుడు గా మహమ్మద్ అప్సర్(ఫ్రూట్స్) ఏకగ్రీవం**



**మరిపెడ,జూన్ 1(ప్రజా జ్యోతి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్,సీతారాంపురం రెహమానియ మస్జిద్ ఆవరణ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి,హాజీ జహంగీర్ ఆధ్వర్యంలో ఆ వేదిక మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కమిటీ శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు సయ్యద్ సర్వర్, మహమ్మద్ ఫైజ్ ఖాన్ సమక్షంలో మండల అధ్యక్షుడు గా అప్సర్(ఫ్రూట్స్) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అప్సర్ (ఫ్రూట్స్)మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని మా హక్కులను కాలరాస్తున్నారని అందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.మరిపెడకు వేదిక ప్రతినిధిగా తనని నియమించిన సయ్యద్ సాదిక్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఉపాధ్యక్షులుగా పఠాన్ మక్బుల్ ఖాన్,కార్యదర్శిగా మహమ్మద్ భాషిత్ ఖాన్,సహాయ కార్యదర్శిగా షేక్ యాకుబ్ పాషా,కోశాధికారిగా షేక్ మున్ని,కార్యవర్గ సభ్యులుగా షేక్ అక్బర్, షాబుద్దీన్,శంషుద్దీన్ జాకీర్ హుస్సేన్,మహమ్మద్ అహ్మద్,షేక్ హుస్సేన్,మైనార్టీ కాలనీ అక్బర్,పెంట్ సాబ్, ఖాజా,యాకుబ్ పాషా తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నూతన కమిటీ ను శాలువాలతో సత్కరించారు.

# తాటిచెట్టు పై నుండి జారిన గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**భీమదేవరపల్లి జూన్ 01 ప్రజాజ్యోతి**

తాటి చెట్టు పై నుండి జారిన గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ పరిధిలో గల తాళ్ల పెల్లి శ్రీకాంత్ 35 అనే గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారిపడగా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన హనుమకొండ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. బాధితుని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# కొండూరు లో అక్రమ చర్చ్ నిర్మాణాన్ని వ్యతిరేకించిన గ్రామ ప్రజలు

**అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ రాయపర్తి తాసిల్దారుకు ఎస్సైకి వినతి పత్రం**



**రాయపర్తి జూన్ 1 ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణం చేపట్టిన చర్చ్‌ను వెంటనే నిలిపివేయాలని కోరుతూ, కొండూరు గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ కు మరియు రాయపర్తి ఎస్సై కి ఆదివారం వినతిపత్రం అందజేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చట్ట విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాన్ని ఆపవలసిందిగ కోరారు. ఈ వినతి అందించే కార్యక్రమంలో గ్రామ యువత: పుల్ల రవీందర్, పంతంగి రేవంత్, జక్కుల సందీప్, ల్యాదల్ల ప్రశాంత్, పోర్ల మహేష్, జిట్టబోయిన రాజు, ఈరెడ్డి భరత్. నాగపురి విజయ్. పోలె వంశీ.దాసరి భాస్కర్. పూస అజయ్. అబ్బోజు రాకేష్. శీల రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ



**టేకుమట్ల జూన్ 01 ప్రజాజ్యోతి న్యూస్ః**
టేకుమట్లమండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు.ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగాసన్మానించారు.వారు మాట్లాడుతూ హనుమంతుడు హిందూసంస్కృతిలో అత్యంతగౌరవనీయమైన దేవుళ్ళు ఒకరు. అపారమైన బలం, అచంచలమైన భక్తి మరియు అపరిమిత జ్ఞానానికి ప్రసిద్ధి చెందిన హనుమాన్ జీ హిందూ పురాణాలలో మరియు ఆధ్యాత్మిక అభ్యాసాలలోముఖ్యమైన పాత్ర పోషించాడని అన్నారు.రెండు గ్రామాల ప్రజలను శ్రీ అభయాంజనేయుని శుభ ఆశీస్సులు కలిగి సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్,నందికొండ రామ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,పిఏసిఎస్ డైరెక్టర్ మారం లింగారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తోట వినయ్ సాగర్, దేవేందర్ పటేల్,వీసం బారత్ రెడ్డి,పిన్నింటి మణిదీప్ రావు, గిరవేణి భాస్కర్,పెంట రమేష్,పెద్దోజు రమణాచారి,మంద రవి,అశోక్,చిక్కుల రవి,మేకల శ్రీకాంత్,గిర వేణకిరణ్,అంతనగిరి దేవేందర్,మేకల అనిల్,మరియు ఉమ్మడి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు. రాజీవ్ యువ వికాసం రుణాలు
# అర్హులైన పేదవారికా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా



**భీమదేవరపల్లి జూన్ 1 ప్రజా జ్యోతి...**
ఇందిరమ్మ ఇండ్లు రాజు యువ వికాసం రుణాలు అర్హులైన పేదవారిక లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా అని భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో దొందు దొందే అని తేటతెల్లం అయింది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలను ఇస్తున్నామని ఇది ప్రజా ప్రభుత్వం అని చెబుతు మండలంలోని 24 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరంగానే లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేపట్టడం అర్హులైన పేదలకు మొండిచేయి చూపి పేదలను పేదలుగానే వదిలేయడం ఎంతవరకు సమంజసం అవుతుందో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిసారించి లబ్ధిదారుల ఎంపికపై పునః సమీక్ష చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**దామెర మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ విడుదల**



**దామెర, జూన్ 01 (ప్రజాజ్యోతి)::**
రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి తెలిపారు. దామెర మండములోని అన్ని గ్రామములలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభ తేదీలను ప్రకటించారు. ఆయా గ్రామాల రైతులు తమ యొక్క భూ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించాలని తాహసిల్దార్ తెలిపారు. జూన్ 3 నుండి 16 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 3 న దామెర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, 04 న సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 5 నల్యాదేళ్ళ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 6 న కోగిల్వాయి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 9 న వెంకటాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 10 న ముస్త్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11 న ఒగ్లాపూర్ లోని గ్రామ పంచాయతీ ఆవరణ, 12 న పసరగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 13 న పులుకుర్తి లోని రైతువేదిక, 16 న ఊరుగొండ లోని రైతువేదిక లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి**



**ఖానాపురం జూన్ 1 (ప్రజా జ్యోతి):**
ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కూడా సిద్ధంగా ఉండాలని,జడ్పీటీసీ,ఎంపీటీసి,సర్పంచ్ ప్రతి వార్డులలో అభ్యర్థులను ఎంపిక చేసి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారాపు అశోక్ ,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,జల్లి మధు, జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల ఉపాధ్యక్షులు మండవ నరేష్, గోలి అరవింద్ రెడ్డి, కోడింయాల యాకస్వామి, కోశాధికారి మండవ కనకదుర్గ, కార్యదర్శులు అటికే సునీత-కుమారస్వామి, గోంది కిరణ్ ,బానోతు అనిల్ ,షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సైకిల్ డే

**జెండా ఊపి ప్రారంభించిన ఎస్సై సాంబమూర్తి**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** ప్రపంచ సైకిల్ డే సందర్భంగా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి హెచ్ రఘు ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ డేను ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాలోని స్థానిక కృష్ణ కాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ ఐశ్వర్య, మరియు క్రీడా కారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ



**టేకుమట్ల జూన్ 1 ప్రజాజ్యోతి న్యూస్ః**
టేకుమట్లమండలంలోని ఆశిరెడ్డిపల్లె గ్రామంలో ఇటీవల మరణించిన పెద్దవేని రమేష్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. వారివెంట బిఆర్ఎస్ నాయకులు పోతన వేణి ఐలయ్య, నందికొండ రామ్ రెడ్డి, ఊద్దమారి మహేష్, తోట సాగర్,నేరెళ్లరామకృష్ణ,జక్కుల కిరణ్,శంకర్,రమేష్, కిరణ్,రాజయ్య,శీను, రాజిరెడ్డి,బిక్షపతి,వెంకన్న,మహేందర్, శ్రీనివాస్,రాజకొమురు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ హక్కుల సంఘం)తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ గా సిద్ధూ అప్పని



భీమదేవరపల్లి జూన్ 1 ప్రజాజ్యోతి... ప్రపంచ మానవ హక్కుల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కమిటీలో భీమదేవరపల్లి మండల వాసి,హన్మకొండ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు గా విధులు నిర్వహిస్తున్న అప్పని సిద్ధూఏసిద్ధేశ్వర్ ను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్(యువజన విభాగానికి)గానూ నియమిస్తూ ప్రకటన విడుదల చేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్చైర్మన్ ,ఎం.డి.సుబ్బారెడ్డి. సిద్దు ఎన్నిక పట్ల మండలంలోని పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సేవలందిస్తామని తెలిపారు.

## గొర్ల కాపర సమస్యలు పరిష్కరించాలి

### ఆత్మకూరు మండల నూతన కమిటీ ఎన్నిక






ఆత్మకూరు, జూన్ 01 (ప్రజాజ్యోతి):: గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించి గ్రామీణ సొసైటీ ఎన్నికలు జలపాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆత్మకూరు మండలం సదస్సు స్థానిక బస్టాండ్ సెంటర్లో ముద్దం సాంబయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరై లింగయ్య మాట్లాడుతూ.. గొర్రెలు మేకల పెంపకం దారులు గొర్రెలు మేకలకు మేత నీరు వైద్యం లేక గొర్ల మేకలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షలు 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపర్ లందరికీ ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ.. గొర్రెల మేకల కోసం ప్రభుత్వ బంజర భూములు చెరువు శిఖాలు తుమ్మ చెట్లను సొసైటీలకు కేటాయించాలని సంగం పోరాటాల ఫలితంగా ప్రభుత్వం కేటాయించింది. రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందులు గొర్ల మేకలకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు నట్టల మందులు వేయకపోవడం దుర్మార్గమని ఆయన ధ్వజమెత్తారు. వెంటనే గొర్ల మేకలకు మందులు వేయాలని డిమాండ్ చేశారు. జిఎంపిఎస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సదస్సులో మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ముద్దం సాంబయ్య, గౌరవ సలహాదారులుగా కాడబోయిన రమేష్, అధ్యక్షులుగా మిర్యాల కుమార్, ఉపాధ్యక్షులుగా నాగరబోయిన ఓదెలు, దుంక దువ్వ రాజన్న, నాగర బోయిన సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా శెట్టి లింగయ్య, సహాయ కార్యదర్శిగా ముద్దం రమేష్ బాబు, నాగరబోయిన సాంబయ్య, ఆర్గనైజర్ కంచ సతీష్, కోశాధికారి మన్నూరి ఓదెలు, కమిటీ సభ్యులుగా గోపు ఎల్లయ్య, నాగర బోయిన దిలీప్, గడ్డి కుమార్, కంచ సతీష్, కాడ బోయిన రవి, కాడబోయిన రమేష్, మొగిలి, మంగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మా తండ్రి పసుపు కుంకుమల కింద ఇచ్చిన భూమిని

### - పక్కవారు లాక్కుంటున్నారు కాపాడండి సారు

### - మహిళా రైతు ఆవేదన



పర్వతగిరి, జూన్ 01 (ప్రజాజ్యోతి) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గ్రామానికి చెందిన బోలుగొడ్డు స్వరూప ఆదివారం పర్తగిరి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి నల్లపు నారాయణ పసుపు కుంకుమ కింద ఏనుగల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 499/ఎ,545/బి, 546, 547 ల నుండి ఎకరాలు 4:37 గుంటల వ్యవసాయ భూమిని పొందానని చెప్పారు. ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పట్టాదారు పాస్ బుక్, ధరణి పహాణి కలిగి ఉండగా! 2005 సం.లో నా భూమిని మా చిన్నాన్న నల్లపు సాంబయ్య ఆక్రమించుటకు ప్రయత్నించగా కోర్టులో కేసు వేశానని తెలిపారు. ఈ విషయంలో కోర్టు వారు నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని, నా భూమికి సర్వే డిపార్టుమెంట్ ద్వారా కొలిపించి హద్దురాళ్ళు కూడా ఏర్పాటు చేయించి డెలివరి పొజిషన్ (కబ్జా) అప్పగించినారని చెప్పారు. అలాగే 2014 సం.లో నల్లపు సౌందర్య, వడ్డె రాణి, నల్లపు ఉష, వడ్డె రమేష్, వడ్డె స్వరూప అనే వ్యక్తులు నాపై దాడిచేసి నా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించగా వారిపై కూడా కోర్టులో కేసువేసి నా భూమిలోకి రావద్దని ఇంజెక్షన్ ఆర్డర్ పొందానని, అయినా నాటి నుండి నేటి వరకు నా భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నిస్తూ, కోర్టు వారు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్లను ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. వీరివల్ల నాకు ప్రాణభయం ఉందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

**పర్వతగిరి ఎస్సై బి.ప్రవీణ్ వివరణ కోరగా**

ఇరు వర్గాలు కోర్టును ఆశ్రయించారు కాబట్టి దీనిలో ఇన్వాల్వెమెంట్ కాకుండా బోలుగొడ్డు స్వరూప ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి, ఈ విషయం పరిశీలనకై స్థానిక తహసిల్దార్ కు బదిలీ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



దామెర, జూన్ 01 (ప్రజాజ్యోతి):: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఊరుగొండ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను కలుసుకుని వారికి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. విద్య ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థాయిలో నిలుపుతుందని అన్నారు. చదువుకున్న పాఠశాలను, చదువు చెప్పిన గురువులను మార్చిపోకూడదని అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పూర్వ విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు, రామబ్రహ్మం, శ్రీనివాసరావు, ధర్మారావు, అంతం రాజు, రవీందర్, సుదర్శన్, సోమయ్య, శ్రీమతి రాధ, గోవర్ధన్, జాకీర్ అలీ, జహంగీర్, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ ఏం పీ వైద్యం పై అధికారుల నిఘా ఏది

### అడ్డు అదుపు లేకుండా నిలువు దోపిడి

### డాక్టర్లను మించుతున్న ఆర్ఎంపి వైద్యం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 1 (ప్రజాజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఆర్ ఎం పీ వైద్యులు వైద్యం పేరుతో నిలువు దోపిడికి పాల్పడుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. మండలంలో విచ్చలవిడి వైద్యం చేస్తూ అర కోర రానీ వైద్యంతో ప్రాథమిక వైద్యం చేయాల్సిన ఆర్ ఎం పీ లు ఎండిలనుమించివైద్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అమాయక గ్రామ ప్రజలకు అధిక దోసులతో ఆరోగ్యానికి హానికరంగా మారిందని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు ఆర్ ఎం పీ లపై ప్రత్యేక నిఘా ఉంచి వారు అందించే వైద్యంపై ఆరా తీయాలని వైద్యులని మించి ప్రవర్తిస్తున్న తీరుపై ఒక కన్ను వేయాలని అమాయక ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ వైద్య అధికారులు గ్రామాల్లో పర్యటించాలని ఆయన అన్నారు.దీనిపై జిల్లా డిఎంఅండ్హెచ్ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రానున్న సీజన్ వ్యాధుల్లో ఆర్ ఎం పీ ల చేతివాటం చూపకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

## మంత్రివర్గవిస్తరణలో

## మున్నూరుకాపులకు ప్రాధాన్యత ఇవ్వాలి



గణపురం ప్రజాజ్యోతి జూన్ 01:రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరిపే మంత్రి వర్గ విస్తరణలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు అవకాశం ఇవ్వాలని గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ కోరారు మొదటి సారిగా మున్నూరుకాపులకు చోటు లేని మంత్రి వర్గం ఏర్పడింది అన్నారు కాబట్టి ఇప్పుడు జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వాలని కోరారు ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్ గణపురం టౌన్ ప్రెసిడెంట్ బోట్ల శ్రీనివాస్ పటేల్ సిరంగి రాజేశ్వరరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మ చారి

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 01:**
గణపురం మండలం స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకున్న అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా ముప్పిడోజు రాజు, కోశాధికారిగా కొండపర్తి ప్రమోద్ చారి, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ళ మధుకర్, సహాయ కార్యదర్శిగా ప్రణీత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం వెంకటాపురం మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ చారి, కొండపర్తి నారాయణమూర్తి,



బోనాల అశోక్, నరసింహమూర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అందరు హాజరు రావాలి

## గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 01:**
కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 8:30 గణపురం మెయిన్ రోడ్ నందు పతాకవిష్కరణ నిర్వహించడం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు



మహిళా నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు యువజన నాయకులు సీనియర్ నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రేపాక రాజేందర్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గూడూరు,జూన్ 01.(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గూడూరు మండలం జగన్నాయకులగూడెం గ్రామపంచాయతీ కారాబార్ గా పని విధులు నిర్వర్తిస్తున్న పెనుక నాగయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆదివారం గూడూరు మండల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకొన్నారు. అనంతరం వారి కుటుంబానికి గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటియు గ్రామపంచాయతీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండి మొయినొద్దీన్,గూడూరు



మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకటయ్య ,పూల వెంకటస్వామి, మండల రమేష్,బ్రహ్మయ్య,తదితరులు జీపీ కార్మికులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

## -బయ్యారం తహశీల్దార్ సిహెచ్.నాగరాజు.



**బయ్యారం, , జూన్ 1. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ముస్తఫా నగర్ వాసుల వనభోజనాల కార్యక్రమం

**బయ్యారం, జూన్ 1. ప్రజా జ్యోతి:**
బయ్యారం మండలం కేంద్రంలోని ముస్తఫా నగర్ వాసులు వనభోజనాల కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక బయ్యారంలోని దామర చెరువు దగ్గర ఉన్నటువంటి గాజులబోడు ఆవరణలోకి వన భోజనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ముస్తఫా నగర్ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ముస్తఫా నగర్ తో పాటు బయ్యారం మండల ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు... ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ పెద్దలు, మహిళలు, యూత్ మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని డీజే డాన్స్ లతో ఆటపాటలతో ఎంజాయ్ చేశారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 01:**
గణపురం మండలకేంద్రం లోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో 1995-1996 సంవత్సరం చదువుకున్న విద్యార్థి విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం జరిగింది విద్య బుద్ధులు నేర్పిన గురువు లను సన్మానించారు. ఒకరికి ఒకరు ఆత్మీయతతో పాలకరించుకున్నారు గురువు లతో వున్నా చిన్నప్పటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో బాబా, అజయ్ కృష్ణ, శంకర్,గోపి, బాలరాజు, రమేష్, సాంబయ్య,రవి,సదయ్య, మనోహర్, పద్మ, సునీత సరిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**తొర్రూరు, జూన్ 1 ( ప్రజా జ్యోతి ):**
ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పట్టణంలోని తొర్రూరు జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ లో చదువుకున్న 1995 -1996 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ భవనంలో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత కొన్ని రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తూరు రమేష్, కుంట రవి, మెరుగు వెంకటేశ్వర్లు, అలవాల రమేష్, ఇట్టే రాజు, శీలం వెంకన్న, రావుల రమేష్, ఐలయ్య, తీగల వెంకటరెడ్డి, గంధం శ్రీరామ్, మూర్తి, జనార్దన్, శీలం యాకయ్య, పంజాల అశోక్, ఝాన్సీ, సునీత, శ్రీలత, సంధ్య, బైరి స్వప్న, విజయ, సరస్వతి, ఇందిర, గడల చంద్రయ్య, గడల వెంకన్న, సలీం, రేగురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా కలెక్టరేట్జూన్ 01, (ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో (సోమవారం) నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ కోరారు.

# మైనర్ లకు మద్యం విక్రయాలు చేస్తున్న కనక దుర్గ వైన్స్

**-వైన్ షాప్ లోనే మద్యం సిట్టింగ్ లు.-అంతా మా ఇష్టం...!-చూసి చూడనట్లు అధికారులు.**






**బయ్యారం,, జూన్ 1. ప్రజా జ్యోతిః**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి నిబంధనలకు తూట్లు పొడుస్తూ గత కొన్ని రోజులుగా గడువు దాటిన బీర్ సీసాల పై ఎక్స్ పైరీ డేట్ అయిపోయినా మద్యం విక్రయాలకు పాల్పడుతూ,మద్యం ప్రియుల ప్రాణాల మీదకు తెస్తున్నట్లు పలువురు మద్యం వినియోగదరుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 18 సంవత్సరంలు నిండని మైనర్ లకు మద్యం అమ్మకూడదని , ప్రభుత్వ, అప్కారి శాఖ నిబంధనలు ఉన్నా అవేమి పట్టింపు లేకుండా,మండలంలో కనకదుర్గ వైన్ షాప్ లో మైనర్ బాలుడు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఉన్నారు.దీనితో మండలంలో సిండికేట్ వైన్ షాపులలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టింపు లేక పోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సిండికేట్ వైన్ షాపులలో నిరంతరం నిఘా పెట్టిన మైనర్ లకు మద్యం అమ్మే వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో మేనేజర్ ముసుగులో అక్రమాలు

**నిందితులను అరెస్ట్ చేసిన సుబేదారి పోలీసులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 01, ప్రజా జ్యోతి**

గోలి గోపాల్ రెడ్డి 2015 సం.లో వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో అప్పటి జాయింట్ సెక్రెటరీ ద్వారా మేనేజర్ గా జాయిన్ అయినాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో పలువుడి దగ్గర డబ్బులు తీసుకొని ఫేక్ మెంబర్షిప్లు ఇస్తూ క్లబ్ కు అన్యాయం చేసినట్లు క్లబ్ సభ్యులు సుబేదార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది దానిపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం పట్టుకోవడం నిందితులైన గోలి గోపాల్ రెడ్డి సుమారు రూ. 1,30,00,000/-, అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి సుమారు రూ. 60,00,000/- మరియు పొడిశెట్టి రవీందర్ సుమారు రూ.10,00,000/-, క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నట్టుగా క్లబ్ కమిటీ నివేధిక సమర్పించినది. ఈ ముగ్గురు కుమ్మక్కు అయ్యి మొత్తంగాను రూ.2,00,00,000/- క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నారు. వీరు సుమారు 145 సభ్యులకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్నారు. ఈ విషయం లో వారి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెల్పి వారు ముగ్గురు కలిసి క్లబ్ వాళ్ళతో మాట్లాడుకుందామని ఆఫీసర్ క్లబ్ కి రావడం లో, సుబేదారీ పోలీస్ వారు వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎస్ఐ రామ రావు, ఎస్ఐ వేంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస స్వామి, ఉమేశ్, దేవేందర్ లను అభినందించిన సుబేదారి సీఐ పి. సత్యనారాయణ రెడ్డి.

# బాపూజీని జాతిపితగా ప్రకటించాలి : డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



**పరకాల జూన్ 1 (ప్రజాజ్యోతి) :**

తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అన్ని తానై ముందు నిలిచిన నికార్సైన తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని పరకాల పోప అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణ ఉన్నంతవరకు పోరాడిన బాపూజీని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జాతిపితగా గౌరవించాలని ఆయన కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బాపూజీ భావజాల వ్యాప్తి కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం పరకాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ మెందు.రవీందర్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ఆ తర్వాత హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో ముందు నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తెలంగాణ వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్, దాసరి బిక్షపతి, పద్మశాలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల అశోక్ తౌటమ్ మధుసూదన్, పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, దార్న కుమారస్వామి, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు కుమారస్వామి, పెగడ సంపత్, చల్లా లక్ష్మణ్, శాయంపేట పద్మశాలి సంఘం నాయకుడు బింగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లను

# పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, జూన్ 01, ప్రజా జ్యోతి**

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో సోమవారం నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మి%ద%షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్దిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే జూన్ 2వ తేదీన పరకాల నియోజకవర్గంలోని లబ్దిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డా. నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

# నిర్వహించుకుందాం...

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 01, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. గ్రామ గ్రామాన జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఎగరేవేయాలని, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. మోసపూరిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల్లోనే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం రోజున ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించనున్నట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు హాజరవుతారని తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, నల్లా స్వరూప రాణి రెడ్డి, సోదా కిరణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.